# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 292 | శనివారం | 22 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in




## నాబార్డ్ చైర్మన్‌తో.. సీఎం భేటీ..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు.ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.




## కేటీఆర్ పాదయాత్రకు.. సిద్ధం..?

- బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ భేటీ
- కేటీఆర్ రాష్ట్రవ్యాప్త టూర్ ప్రారంభం..?
- ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు
- ఏప్రిల్ 27వ తేదీన వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభ..?
- భారీ బహిరంగ సభ బాధ్యతలు హరీశ్ రావుకే..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్త టూర్ ప్రారంభమైంది. తెలంగాణ జిల్లాల్లోని పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశమవుతున్నారు. సూర్యపేట జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ భేటీ అయ్యారు. సడెన్‌గా ఇలా కార్యకర్తల వద్దకు వెళ్లాలనే నిర్ణయం వెనుక చాలా పెద్ద కారణమే ఉంది.ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం. 25 సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది గులాబీ పార్టీ. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు తెలంగాణ వ్యాప్తంగా జరుపుకోవాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్టీ ప్లీనరీ సభ, ఏప్రిల్ 10 నుంచి 27వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఏప్రిల్ 27వ తేదీన వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై కేటీఆర్ ఈ భేటీల్లో చర్చిస్తారు. దీని కోసం అన్ని జిల్లాల్లో సన్నాహక సభలు నిర్వహించనున్నారు. తెలంగాణ వ్యాప్తపర్యటన ఇప్పుడు పార్టీ వర్గాల్లోను, రాజకీయంగాను చర్చ సాగుతోంది. పార్టీకి కేటీఆర్ అండ్ హరీశ్‌రావు రెండు కళ్లు. 2018 ఎన్నికల తర్వాత కేటీఆర్‌కు వర్కింగ్ ప్రసిడెంట్‌గా కేసీఆర్ ప్రమోషన్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన తర్వాత కేసీఆర్ కేబినెట్‌లో కేటీఆర్‌తోపాటు హరీశ్‌రావుకు చోటు కల్పించలేదు. పార్టీలో కేటీఆర్‌కు ప్రమోషన్ ఇచ్చిన కేసీఆర్ హరీశ్‌కు ఏడాది తర్వాత ఆర్థిక మంత్రిగా ఛాన్స్ ఇచ్చారు. గత శాసనసభ ఎన్నికల్లోను కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తే హరీశ్‌రావు మాత్రం మెదక్ జిల్లాకే పరిమితమయ్యారు. హరీశ్‌రావును కూడా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేలా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్న వాదన హరీశ్ అభిమానులు, పార్టీ నేతలు ప్రస్తావిస్తుంటారు. గతంలో ఇలా లీడ్ తీసుకొని పార్టీ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్న సందర్భాలు చాలా తక్కువ. ప్రత్యేక కార్యక్రమాలకే వెళ్లారు.. తప్ప ఇలా ఎప్పుడూ వెళ్లలేదు. ఇప్పుడు మాత్రం రాష్ట్రవ్యాప్తంగా టూర్ పెట్టుకున్నారు. ఈ మధ్య కాలంలోనే కేటీఆర్ మనసులో మాట చెప్పారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. అప్పట్లో ఇదో పెద్ద చర్చకు దారి తీసింది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచనతోనే ఈ ప్రకటన చేశారా లేక కేటీఆర్ తనకు తానుగానే కార్యాచరణ ప్రకటించారా అన్న డిస్కషన్ పార్టీ వర్గాల్లో నడిచింది. ఇప్పుడు పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తోంది. దీన్ని విజయవంతం చేసే బాధ్యతను వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ అప్పగించారు. అందుకే కేటీఆర్ రాష్ట్ర టూర్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో సన్నాహక సభలు నిర్వహించి పార్టీ నేతలతో మాట్లాడతారు. ఇది కేవలం సిల్వర్ జూబ్లీ వేడుకల కోసం చేస్తున్న సన్నాహకం మాత్రమే కాదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇది ఓ రకంగా పార్టీ అంతా కేటీఆర్ కనుసన్నల్లోకి తీసుకొచ్చే ఎత్తుగడగా చెబుతున్నారు. కేటీఆర్‌కు కీలక బాధ్యతలు అప్పగిస్తారని ఎప్పటి నుంచో చర్చ నడుస్తున్నా అదే టైంలో సీనియర్ అయిన హరీశ్ పరిస్థితి ఏంటీ ఏ బాధ్యతలు అప్పగిస్తారనే మాట కూడా వినిపిస్తోంది. గులాబీ పార్టీలో సీనియర్ లీడర్లలో..

■ మిగతా 4లో..



## ఉగ్రఘటనలు కూడా తగ్గాయి

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
ఆర్టికల్ 370 రద్దుతో 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు తగ్గిపోయాయని.. అక్కడ ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నట్లు చెప్పారు. రాజ్యసభలో హోం శాఖ పనితీరుపై జరిగిన చర్చ సందర్భంగా షా మాట్లాడారు. ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానం అనుసరిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వాల పనితీరుపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.'గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలతో కశ్మీర్‌ను నాశనం చేశాయి. అయితే, తమ ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలు కాపాడటంపైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. 2004-2014 మధ్య ఈ ప్రాంతంలో 7,217 ఉగ్రవాద సంఘటనలు జరిగాయి. 2014 నుంచి 2024 మధ్య ఆ సంఖ్య 2,242కి తగ్గింది. మోదీ పాలనలో కశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రవాదాన్ని జీరో టాలరెన్స్ విధానంతో కఠినంగా అణచివేశాం.2026 మార్చికల్లా నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం. ఉగ్రఘటనలే కాకుండా రాళ్ల దాడులు కూడా తగ్గాయి. కశ్మీర్ యువకులు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. 2019 నుంచి 2024 వరకూ యువతకు 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య కూడా పెరిగింది. పెట్టుబడులు కూడా పెరిగాయి. జమ్ము కశ్మీర్‌లో ఇప్పటికే రూ.12,000 కోట్ల విలువలైన పెట్టుబడులు వచ్చాయి. రూ.1.1 లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటున్నాయి' అని అమిత్ షా తెలిపారు.

## వివక్షపై నిజం నిగ్గుతేలాలి..!



**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
కులగణన డిమాండ్‌ను లోక్‌సభలోప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్, విద్యావేత్త సుఖ్‌దేవ్ థోరట్‌తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు. 'ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్‌తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహాపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటపడాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.

## ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ..!



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబి య్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందు కోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో

■ మిగతా 4లో..

## కూలీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డి మంచి వక్త.. మంచి కళాకారుడు అధ్యక్షా.. అంటూ ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను హరీశ్ రావు గుర్తు చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టారు. ఆరు గ్యారెంటీలు ఆవిరైపోయాయి. కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందుకుంటూ ప్రజా జీవితం చక్కగ సాగుతున్న సందర్భం. స్వర్గాన్ని కిందకు దించుతామనే రీతిలో వీళ్లు హామీలు ఇచ్చిన్రు. ఆరు గ్యారెంటీల పేరుతో బాండు పేపర్లు ముద్రించి ఆశలు రేపిన్రు. ఆరు గ్యారెంటీల్లో ప్రధానమైన అంశాల మీద ప్రస్తావన లేదు, ప్రతిపాదన లేదు. దాదాపుగా చేతులెత్తేసారు. ఆరు గ్యారెంటీల్లో మొదటి హామి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెలా 2500 మహాలక్ష్మి ఊసే ఎత్తలేదు. మాట కూడా ఎత్తని మరో హామి, 4వేల పింఛన్. ముసలివాళ్లు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, గీతన్నలు తదితర 44 లక్షలనిరుపేద ఆశల్ని ఈ బడ్జెట్ అడియాశలు చేసింది అని హరీశ్‌రావు మండిపడ్డారు.మన ముఖ్యమంత్రి కూడా మంచి

■ మిగతా 3లో..

# రణరంగంగా కర్ణాటక అసెంబ్లీ..!

**కర్ణాటక, తెలంగాణ ముచ్చట్లు :**

హనీ ట్రాప్ వ్యవహారం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. కేంద్ర మంత్రులతో సహా దాదాపు 48 మంది రాజకీయ నాయకులు హనీ ట్రాప్‌లో చిక్కుకున్నట్టు కర్ణాటక సహకార శాఖ మంత్రి రాజన్న గురువారం రాష్ట్ర అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ సమస్య ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితం కాదని, దీనిపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ విషయాన్ని నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతి పక్ష బీజేపీ నేతలు లేవనెత్తారు. హనీట్రాప్ వ్యవహారంపై చర్చకు పట్టుబడ్డారు. అయితే, ఇవేవీ పట్టించుకోకుండా కర్ణాటక ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును అసెంబ్లీలో స్పీకర్ పాస్ చేశారు.దీంతో సభ రణరంగంగా మారింది. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. తమ చేతుల్లోని ముస్లిం కోటా బిల్లు ప్రతులను చించి స్పీకర్‌పై వేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్లకు నాలుగు శాతం కోటా ఇచ్చేందుకు ప్రభుత్వం చట్టం తెచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఈ బిల్లును బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కోర్టుకు వెళ్తామని చెబుతోంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్లకు నాలుగు శాతం కోటా ఇచ్చేందుకు కర్ణాటక సర్కారు నిర్ణయం తీసుకున్నది. ఇందుకోసం రూపొందించిన బిల్లుకు గత వారం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కర్నాటక ట్రాన్స్‌పరెన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ చట్టంలో సవరణ తీసుకురానున్నారు. కేటీపీపీ చట్టంలో క్యాటగిరీ 2బీ కింద రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో ప్రకటించారు.

క్యాటగిరీ 2బీలో ముస్లిం కాంట్రాక్టర్లు ఉంటారన్నారు. క్యాట గిరీ 1 కింద ఎస్సీ, ఎస్టీలు, క్యాటగిరీ 2ఏ కింద వెనుకబడిన తరగతులు వారుంటారు. కేటీపీపీ చట్టం ప్రకారం క్యాటగిరీ 2బీ కింద ఉన్న ముస్లిం కాంట్రాక్టర్లు సుమారు రెండు కోట్ల మేర ప్రభుత్వ పనులు చేసేందుకు అర్హులు అవుతారు.



# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి



**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి**
**-జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 2024-25 వార్షిక ఋణ ప్రణాళికలో డిసెంబర్ 2024 వరకు 3610.49 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1801.04 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1569.82 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యా ఋణాలుగా 24.63 కోట్లు, గృహ ఋణాలుగా 73.97 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 7818.81 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 3644.19 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 11463 కోట్లు డిసెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 891 మహిళా సంఘాలకు 2024-25 సంవత్సరానికి రూ. 17769.95 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు అందించాలని తెలిపారు. పిఎం ఇజిపి., పిఎం ఎఫ్ఎంఇ. ఋణాలు లబ్ధిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వ్ బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్, ఎస్బిఐ ఆర్ఎం జి. లింగస్వామి, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, టిజిఎం ఆర్ఎం విజయ్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవి రాణి, అధికారులు, పాల్గొన్నారు.

# అన్యాయాలకు,దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కి ఇచ్చే ఘనమైన నివాళి.

**- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్.**
**- స్వాతంత్ర్య ఉద్యమంలో నిప్పు కణికలు భగత్ సింగ్ సహచరులు.**
**- యుటీయఫ్ రాష్ట్ర నాయకులు నాగమలేశ్వరరావు.**
**- మార్చి 23 భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సదస్సు.**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సమాజంలో అన్యాయాలకు,దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్‌కి ఇచ్చే ఘనమైన నివాళి అన్ని,స్వాతంత్ర్య ఉద్యమంలో నిప్పు కణికలు భగత్ సింగ్ సహచరులు డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్,- యుటీయఫ్ రాష్ట్ర నాయకులు నాగ మలేశ్వరరావులు పిలుపునిచ్చారు. మార్చి 23 భగత్ సింగ్, రాజ్ గురు, సూక్ దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా యస్‌యఫ్ఐ, డివైయఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మారక వారోత్సవాలలో భాగంగా స్థానిక చిమ్మపుడి హైస్కూల్‌లో వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది.ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ వర్ధంతి సభలో వారు అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని,వాటిని అధిగమించి సేవా కార్యక్రమాలు క్రీడా రంగాల్లో ముందుండాలనీ వారు అన్నారు. విద్యార్థులను యువతులను చైతన్య పరచడంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ముందుంటుందని ఆయన అన్నారు.భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులకు నిజమైన నివాళి ఇవ్వడమంటే అవినీతి, మతోన్మాదం డ్రగ్స్, అశ్లీల సినిమాలు,కార్పొరేట్ క్రీడలు, అత్యాచారాలు, యూటీజింగ్,ర్యాగింగ్, మద్యం, విద్య కషాయికరణకు, మతోన్మాదంకి,డ్రక్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలని వారు పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లలిత భవాని మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మంచి అలవాట్లు, లక్షణాలు నేర్చుకోవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు రజిత, మనోజా, పద్మ, కాశయ్య,డివైయఫ్ఐ నాయకులు నవీన్, మనోజ్, లోకేష్,గీతాంజలి,పుష్ప పాల్గొన్నారు.







## రోడ్డు కబ్జాపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం

**-బోయిని పుల్లన్న యాదవ్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

అక్రమంగా రోడ్డును కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మిస్తున్నానని పెద్దమందడి గ్రామానికి చెందిన కొంతమంది నిజానిజాలు తెలుసుకోకుండా తనపై చేసిన ఆరోపణలను ఇదే గ్రామానికి చెందిన గొల్ల పుల్లన్న యాదవ్ తీవ్రంగా ఖండించారు. పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డును అక్రమంగా కబ్జా చేసి ప్రహరీ గోడను నిర్మిస్తున్నారని కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తూ.. గురువారం తాసిల్దార్ కు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. ఇదే విషయంపై శుక్రవారం గొల్ల పుల్లన్న యాదవ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మా యొక్క స్వంత భూమి సర్వే నెంబర్ 3 నందు 2.28 ఎకరాల భూమి ఉన్నది. దీనికి సంబంధించి హద్దులు ఉన్నాయి. హద్దుల ప్రకారం ప్రహరీ గోడలు నిర్మించుకుంటున్నామని, అలాగే గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రహరీ గోడను కలుపుకొని మా పరిధిలో గోడను నిర్మించుకుంటున్నామని ఎక్కడ కూడా రోడ్డును ఆక్రమించలేదని తెలిపారు. మా యొక్క భూమి 28 గుంటలు తక్కువగా ఉన్నది. రోడ్డు మా భూమిలో ఉన్నదని అనుమానం ఉంది. ఎమ్మార్వో నక్ష ప్రకారం మా యొక్క 2.28 ఎకరాల భూమిని మాకు చూపించాలని,33 ఫీట్ల రోడ్డుకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మేము ఎలాంటి భూ ఆక్రమణలకు పాల్పడలేదని అన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అసత్య ఆరోపణలు మానుకోవాలని పుల్లన్న యాదవ్ సూచించారు. రెవెన్యూ అధికారులే సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఘనత

**- డిఎస్ మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు, ఏకగ్రీవంగా ఆమోదం పొందడం మాదిగ ఉప కులాలకు శుభదినం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డిఎస్. మహేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్. మహేష్ మాట్లాడుతూ, ఇది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నేతృత్వంలో, సాధించుకున్న విజయమని కొనియాడారు. మాదిగ అమరుల త్యాగాలు, మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న, మరియు మాదిగ అమర వీరుల కుటుంబాలకు, సుధీర్ఘంగా 30 ఏళ్ల పాటు ఉద్యమం చేసిన ఎంఆర్‌పిఎస్ ఉద్యమకారులకు, మంద కృష్ణ మాదిగకు అన్ని పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయం. కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల సంక్షేమం. సీఎం రేవంత్ రెడ్డి అంటేనే ప్రజా పాలన. తెలంగాణ రాష్ట్రంలో 23 శాతం ఉన్న, బీసీ రిజర్వేషన్లు, నేడు 42% చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని , గత 30 సంవత్సరాల నుండి, ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి, వారి కళలను, సాకారం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గార్కి, నాగర్ కర్నూల్ ఎం పి. డాక్టర్. మల్లురవి కి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, బడుగు, బలహీన వర్గాల, దళిత వర్గాల ప్రజలు ప్రజా పాలన ప్రభుత్వాన్ని మరో పదేళ్లు దీవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్. మహేష్ అన్నారు.

## మహిళా లోకానికి మణిమకుటం సునీతా విలియమ్స్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



చింతకాని మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పత్తిపాటి లక్ష్మి కాంతమ్మ మాటాడుతూ స్త్రీ జాతి ఔనత్యాన్ని జగతికి చాటి చెప్పిన మహనీయురాలు సునీత విలియమ్స్ అని అన్నారు. మహిళలు వంట గదికే పరిమితం అని సమాజంలో చిన్న చూపు చేసే వారికీ సింహాస్వప్నంగా కనపడుతుంది అని ఈరోజుల్లో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు అని కొనియాడారు. ఆడదంటే అబలకాదు సభల అని అటువంటి స్త్రీ శక్తి వంతురాలు అని సకల సృష్టికి మూలదారం ఐన మహిళ మరణానికి భయపడకుండా ప్రతీకుల పరిస్థితిలో కూడా భయం లేకుండా తొమ్మిది నెలలు తన గర్భంలో శిశువును దాచుకొని ఈ లోకానికి బిడ్డను అందించినట్టుగా తొమ్మిది నెలలు అంత రిక్షంలో ఉండి ఈ భూమి మీదకు వచ్చి ప్రపంచానికి తన భరత మాతను స్త్రీ జాతి కీర్తిని ప్రజవాలింప చేసారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఎంపీజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో స్థానిక అజీజ్ గల్లీ లోని, జెఐహెచ్ ప్రధాన కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ముఖ్య అతిదులుగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, మున్సిపల్ సహాయ కమీషనర్ ఎండి షఫీఉల్లా లు, విశిష్ట అతిథులుగా ఎండి సాధిక్ అహ్మద్, ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్, ఎండి ఇలియాస్, జెఐహెచ్ కార్యదర్శి (లీగల్) ఎంపిజే వ్యవస్థాపక సభ్యులు, బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ బి పురంధర్ మాట్లాడుతూ ఇటువంటి ఇఫ్తార్ విందులతో మత సామరస్యం వెల్లివిరుస్తుందని, అన్నారు. మున్సిపల్ సహాయ కమీషనర్ ఎండి షఫీఉల్లా మాటాడుతూ రంజాన్ మాసం అతి పవిత్రమైనదని, ప్రతి ముస్లిమ్ విధిగా ఉపవాస దీక్షను పాటించాలని తెలిపారు. ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ఎం డి సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ నెల రోజులపాటు ముస్లిం సోదరులు నిర్వహించే ఉపవాస దీక్షలు సమాజ హితానికి ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. జిల్లా ఎంపీజే అధ్యక్షులు షేక్. ఖాసిం మాట్లాడుతూ రంజాన్ అంటే పవిత్ర ఖురాన్ అవతరించిన మాసమని, అందుకు కృతజ్ఞతగా ప్రపంచంలోని ముస్లింలందరూ కఠినమైన ఉపవాస దీక్షను పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, ఐటా రీజనల్ సెక్రెటరీ ఎండి ముజీబ్, కాంగ్రెస్ నాయకులు రషీద్, ఎంపిజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ డి




నాసర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎంఏ గఫార్, కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు ఎండి రజబాలి, ఎండి జమీల్, ఎస్డి రఫీక్, మీడియా కన్వీనర్ టిఎస్ చక్రవర్తి, ఎంపిజె సభ్యులు ఎండి గఫార్, ఎండి పాషా, ఎస్డి ఇస్మాయిల్, రహమాన్, అన్వర్, హుసేన్ మియా, షర్ఫుద్దీన్, నాగుల్ మీరా, వివి సుబ్బారావు, సిద్ధంశెట్టి శ్రీకాంత్, గోపి, ఎండి యాకుబ్ పాషా, షేక్ సైదులు, అజయ్, పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

**-చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మీ**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఏప్రిల్ 15లోగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకా రులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యే కతల ఆధారంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించ నున్నట్లు, 2024, డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకా రులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగ ములో 10 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరాలకు తగ్గకుండా అనుభ వము కలిగి ఉండాలని అన్నారు. అర్హతలు కలిగిన ఔత్సా హికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి 2025, ఏప్రిల్ 15 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ, హన్మ కొండ కార్యాలయంలో సమర్పించాలని, తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని, 2025 మే 30 లోపు దరఖాస్తుదారుడి ఉత్పత్తిని మగ్గంపై తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మ కొండ కార్యాలంలో సంప్రదించాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న న్యాయవాది నందిమల్ల త్రినాథ్



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండల కేంద్రంలోని జామియా మసీద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో అడ్వకేట్ నందిమల్ల త్రినాథ్, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, ముస్లిం సోదరులకు ఫ్రూట్స్ తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్వకేట్ నందిమల్ల త్రినాథ్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం త్యాగం, సహనానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత ప్రేమ ,సౌభ్రతూత్వాన్ని పెంపొందించే పర్వదినం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నందిమల్ల త్రినాథ్ ముస్లిం సోదరులు వాహిద్, మోయిన్, ఎండి జావీద్, మాజీ ఉపసర్పంచ్ వాహీద్, ఖాదర్, జబ్బార్, పాప, సుల్తాన్, ఇమ్రాన్, రఫిక్, పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్‌ని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా !

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
హైదరాబాద్ - తెలంగాణ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సత్తుపల్లి మండలం కిష్టారం సింగరేణి ఓసిలోని శైలో బంకర్, వివిధ సమస్యలు ద్వారా ప్రజలు ఇబ్బంది గురించి, సత్తుపల్లి నియోజకవర్గంలో నూతన ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ ని మంజూరు కొరకు మరియు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయగలరని కోరిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.అనంతరం కాళోజీ నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కెఎన్ఆర్‌యుహెచ్‌ఎస్ నూతన విసిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.వి నందన్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న డాక్టర్ మట్టా!





**సత్తుపల్లి, ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
తల్లాడ మండలం పాత పినపాక గ్రామం మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్.అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ, ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు సోదరీమణులు ఉపవాసాలు ఉండి నిరంతరం ఐదుపూట్లు నమాజ్ చేస్తూ ఆ అల్లాను స్మరించుకుంటూ ఉంటారని అన్నారు. పాత పినపాక ముస్లిం పెద్దలు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుపాత పినపాక గ్రామస్తులు, ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

**పెద్దపల్లి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం, 11ఏళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమిలేదని, సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్దత కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పెద్దపల్లి పట్టణం లోని చేకురాయి క్రాస్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా జెండా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ పేరు ప్రఖ్యాతులు గల 4 గురు న్యాయవాదులను నియమించి 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బలమైన వాదనలు వినిపించి 6గురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం మేరకు రాష్ట్రంలో షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ద్వారా ఎస్సీలను 3 భాగాలుగా విభజించిన 15 శాతం రిజర్వేషన్లు వాటా తేల్చామని అన్నారు. 1930లో బ్రిటీష్ కాలంలో కుల గణన జరిగిందని, 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని తెలిపారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో చట్టబద్దత పొందేవరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికారు. 11 ఏళ్ళ పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమిలేదని విమర్శించారు. ఎన్డీయే పాలనలో దేశం ఆర్థికంగా దివాళ తీసిందని, మోడీ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాల పేరుతో రైతులను ఢిల్లీ నడి ఒడ్డున కాల్చి చంపిన బీజేపీకి కాంగ్రెస్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1200 కోట్లు సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గ రైతులకు రు.58.62 కోట్లు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించమని తెలిపారు. యువ వికాసం ద్వారా అర్హులైన యువతకు ఉపాధి కోసం సబ్సిడిపై రుణాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సాధిస్తుంటే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కళ్ళు, చెవులు లేని గుడ్డి, చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న యాసంగిలో కూడా గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు నిరంతరం కాల్వల వెంట తిరుగుతున్నామని, పొలాలు ఎండకుండా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాది అని, యువ వికాసం పథకం ద్వారా అర్హులైన కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, మస్రత్, బూశనవేణ సురేష్ గౌడ్, సందనవేన రాజేందర్, బండారి సునీల్, ఆరె సంతోష్, కదార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, జాని, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సుధాకర్ రెడ్డి, నేత్తెట్ల కుమార్, గుజ్జుల కుమార్, ఆరగొండ రాజ్ కుమార్, రవీందర్, పరమేశ్వర్, దాసరి రాజేశం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూలీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

మొదటిపేజీ తరువాయి
వక్త, మంచి కళాకారుడు అధ్యక్షా.. ఎన్నికల ముందు పల్లె పల్లెనా తిరుగుతూ ఎంతో నాటకీయంగా, డ్రమటిక్‌గా వారు చెప్పిన డైలా గులు ఒక్కసారి మళ్లీ గుర్తు చేస్తున్నా.. "వచ్చే నెలా డిసెంబర్ 9 నాడు, ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. రెండు వేలు కాదు, నాలుగు వేల పించన్ వస్తది" అన్నడు. ఇంకేం అన్నడు"మనువడు వచ్చి కాళ్లు ఒత్తుతడు, పెట్రోల్‌కు ఐదు వందలో, వెయ్యో అడుక్కుంటడు అవ్వా" అన్నడు. ఈ రాష్ట్రంలో 44 లక్షల మంది ఆసరా పింఛన్‌దారుల చెవుల్లో ఈ మాటలు ఇంకా గింగురుమంటున్నయి. మనవడు కాళ్లొత్తడం లేదు గానీ, అవ్వా తాతలు కన్నీళ్లు ఒత్తుకొంటున్నరు. పింఛన్ 4 వేలు ఎప్పుడైతదా.. అని ఎదురుచూస్తూనే కొందరు కాలం చేసిన్రు. తీరా జరుగుతున్నదేమిటి? ఒక్క కొత్త పింఛన్ మంజూరు చేయలేదు. కానీ, లక్షమందికి పింఛన్లు కోత పడింది. ఇంట్లో ఎందరుంటే అందరికీ ఇస్తాం అని ఊదరగొట్టిన్రు. ఇవాళ అవ్వ లేదు, తాత లేదు, 4 వేల పెన్షన్ లేదు అధ్యక్షా.. యువ వికాసం పేరిట రూ.5లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. భట్టి విక్రమార్క 2 బడ్జెట్లు పెట్టినా దాని ప్రస్తావనే లేదు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట 12వేలు అన్నరు. కోటి మంది కూలీలు ఉంటే లక్ష లోపే ఇచ్చ చేతులు దులుపుకొన్నరు. కోటి మందికి ఇవ్వాలంటే 12వేల కోటక్లు కావాలి. గత బడ్జెట్‌లో 906 కోట్లు పెట్టారు. 300 కోట్లు కోత పెట్టిఈ బడ్జెట్ లో 600 కోట్లకే కుదించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. కూలీ లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అధ్య క్షా.. బాండ్ పేపర్లు బంగాళాఖాతంలో కలిసినయి. గాంధీలిచ్చిన వాగ్దానాలు గాలి మాటలే... ఆరు గ్యారెంటీల కు దిక్కు లేదు గానీ, అందాల పోటీలు పెడుతరట. మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె అన్నట్టున్నది. 2బడ్జెట్ల తర్వాత ఆరుగ్యారెంటీల మీద చేతు లెత్తేశారు. ఆరు గ్యారెంటీల విషయంలో మీ వైఖరి ఎట్లుందంటే..

## వర్గీకరణ విషయంలో కీలక పాత్ర పోషించిన దామన్నకు కృతజ్ఞతలు

**-వేల్పుల మురళి**


**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఎస్సీ వర్గీకరణ విషయంలో కీలక పాత్ర పోషించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేల్పుల మురళి హైదరాబాదులో తన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ విషయంలో కీలక పాత్ర పోషించిన ఎస్సీ వర్గీకరణ విషయంలో కీలక పాత్ర పోషించిన దామన్నకు



జాతి రుణపడి ఉండాలని రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో మాదిగల సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో పంచాయతీలకు కైవసం చేసుకో వాలని కోరారు అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్ర మార్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలబడి వారికి కానుకగా ఇవ్వాలని గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి దామోదర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ..ఒకరు మృతి

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా, సత్తుపల్లి పట్టణం చెందిన అడపా రాజేంద్రప్రసాద్, భార్య పుష్పావతి కారులో అశ్వారావుపేట వెళ్లి వస్తుండగా కారు, మిల్క్ డైరీ వ్యాన్ ని ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువురిని 108లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పుష్పావతి (55)అప్పటికే మృతిచెందారు. రాజేంద్రప్రసాద్‌కి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.మృతురాలి కుమార్తె హర్షిణి గత శనివారం వివాహం జరగ్గా పెళ్లింట విషాదం నెలకొంది.పుష్పావతి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, గాయపడిన అడపా రాజేంద్ర ప్రసాద్‌ని పరామర్శించి నా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# యాంటీ ఇండియా టెర్రరిస్టుల గుండెల్లో టెర్రర్..!

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**
ఎప్పుడు ఎవడొస్తాడో తెలియదు! ఎలా వేసేస్తాడో అర్థం కాదు! వారి చావు ఎంత ఘోరంగా ఉంటుందో.. అస్సలు ఊహించలేరు. వారి నేల మీదే.. క్షణాల్లో ఖతమైపోతున్నారు. టెర్రర్ ఎటాక్స్‌ని ప్లాన్ చేస్తున్న టెర్రరిస్టులందరి గుండెల్లో ఇప్పుడు టెర్రర్ మొదలైంది. పాకిస్థాన్ ఉగ్రవాదులకైతే.. కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఎక్కడున్నా.. ఎంత రహస్య ప్రదేశంలో దాక్కున్నా.. వారి చావు వారిని వెతుక్కుంటూ వచ్చేస్తోంది. ఒక్కొక్కరి ప్రాణాలు తీసేస్తోంది. గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో వరుసగా హతమవుతున్నారు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులు. మొన్నటికి మొన్న కుల్ భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనకున్న మతపెద్ద హతమయ్యాడు. ఇప్పుడు.. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి అయిన హఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ పాకిస్థాన్‌లోనే ఖతమయ్యాడు. కొన్నాళ్లుగా గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది భారత వ్యతిరేక శక్తులను ఖతం చేస్తున్నారు. లేటెస్ట్‌గా.. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడైన హఫీజ్ సయీద్ మేనల్లుడు.. అబూ కతల్ హతమయ్యాడు. తన అనుచరులతో కాన్వాయ్‌లో వెళ్తుండగా.. ఒక్కసారిగా గుర్తు తెలియని వ్యక్తులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో అబూ కతల్‌తో పాటు అతని బాడీగార్డ్స్ కూడా చనిపోయారు. నిత్యం పాకిస్థాన్ ఐఎస్ఐ నీడలో సంచరించే అబు కతల్‌ని.. ఇలా లేపేయడం హాట్ టాపిక్‌గా మారింది. హఫీజ్ సయీద్, అబూ కతల్ హిట్ లిస్టులో ఉన్నారని ఐఎస్ఐకి తెలుసు. వాళ్లను.. పదేళ్లుగా జాగ్రత్తగా కాపాడుతూ వస్తుందనే సమాచారం ఉంది. అబూ కతల్‌కి ఐదు మారుపేర్లు ఉన్నాయి. హఫీజ్ సయీద్.. లష్కరే తోయిబాకి చీఫ్ అయినా.. తన మేనల్లుడైన అబూ కతల్‌ని చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా నియమించాడు. ప్లాన్ హఫీజ్ వేస్తే.. దానిని అమలు చేసేది అబు కతల్. లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ కతల్.. ఇండియాలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్నాడు. 2023లో రాజోరి జిల్లాలో జరిగిన ఉగ్ర దాడి, 2024 రియాసి జిల్లాలో జరిగిన బస్సు దాడిలో పాల్గొన్నాడు అబూ కతల్. ఇవి మాత్రమే కాదు జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు ఇతనే బాధ్యుడు. అందువల్ల.. ఎన్ఐఏతో పాటు ఇండియన్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల హిట్ లిస్టులో ఉన్నాడు. 2024 జూన్ 9న రియాసి జిల్లాలో.. శివకోరి గుహలో ఉన్న శివాలయాన్ని దర్శించుకునేందుకు వెళ్తున్న హిందూ యాత్రికుల బస్సుపై దాడి చేశారు. అబూ కతల్ నాయకత్వంలో జరిగిన ఈ దారుణమైన దాడిలో.. 9 మంది పౌరులు మరణించారు. 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఉగ్ర దాడి తర్వాత రియాసి జిల్లాలో కొత్త భయాందోళన మొదలైంది. 2023 జనవరిలో రాజోరి జిల్లాలోని దంగ్రీ గ్రామంలో నలుగురు ఉగ్రవాదులు ప్రవేశించి.. పౌరులని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారు. ఈ ఉగ్రదాడిలోనూ అబూ కతల్ పాత్ర ఉంది. ఈ దాడిలో ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయ పడ్డారు. జమ్మూకశ్మీర్ సరిహద్దు గ్రామాల్లోని యువకులకు డబ్బు ఆశ చూపి.. లష్కరే తోయిబాలోకి రిక్రూట్ చేస్తున్నాడు అబు కతల్. అదొక్కటే కాదు.. మైనారిటీ సమాజానికి చెందిన పౌరులని, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని ఎటాక్స్ చేయడంలో అబూ కతల్ పాత్ర ఉంటుంది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, బోర్డర్ దాటి చొరబడటం, పౌరులని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం, అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించడం లాంటివన్నీ.. అబూ కతల్ కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. వీటన్నింటిపై లోతైన దర్యాప్తు తర్వాత ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో ముగ్గురు పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా కమాండర్లు ఉన్నారు. అందులో.. అబూ కతల్, సైఫుల్లా అలియాస్ సాజిద్ జట్, మహమ్మద్ ఖాసిం ఉన్నారు. జమ్మూకశ్మీర్‌ని అస్థిరపరిచేందుకు దాడులు ప్లాన్ చేయడం, పాకిస్థాన్ నుంచి వచ్చే సూచనల్ని అమలు చేయడం లాంటివి చేయడంలో ఇతనిదే కీలక పాత్ర. అలాంటి.. అబూ కతల్ ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతమవడంతో.. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరాటంలో.. ఓ ముఖ్యమైన పరిణామానికి నాంది పలుకుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయ్. పాకిస్థాన్ టెర్రరిస్టులకు, ఖలిస్థాన్ వేర్పాటువాదులందరికీ.. ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తుల భయం పట్టుకుంది. ఇదంతా.. కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. కొన్ని నెలలుగా నడుస్తున్న వ్యవహారమే. ఇప్పటికే.. ఈ తరహాలో చాలా మంది హతమయ్యారు. ఇక ముందు కూడా ఇది కొనసాగుతుందనే సంకేతాలిస్తున్నారు.

# ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ..!

మొదటిపేజీ తరువాయి
ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్న ట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్ కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సీసీఐపై సన్నగిల్లుతున్న ఆశలు

**అదిలాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ఆదిలాబాద్ జిల్లాలో పరిశ్రమల పునరుద్ధరణ, కొత్త పరిశ్రమల ఏర్పాటు కలగానే మిగిలిపోతోంది. జిల్లాలో ఇప్పటివరకు చెప్పుకోదగ్గ భారీ పరిశ్రమలేవీ లేకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడింది. ఇటీవల వరంగల్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు సైతం అనుమతి వస్తుందని ప్రజలంతా భావించారు. కానీ వరంగల్‌కు అనుమతి ఇచ్చిన కేంద్రం.. ఆదిలాబాద్ ఎయిర్ పోర్టును మాత్రం పక్కన పెట్టింది. మరో వైపు ముప్పై ఏండ్ల కింద మూతబడిన సీసీఐ (సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఫ్యాక్టరీని అయినా తిరిగి ప్రారంభిస్తారన్న ఆశతో ఉన్న ప్రజలకు మరోసారి నిరాశ తప్పలేదు. ఫ్యాక్టరీలోని సామగ్రిని తుక్కు కింద అమ్మేందుకు కేంద్రం టెండర్లు పిలవడంతో ప్రజలంతా హతాశులయ్యారు. ఫ్యాక్టరీని తిరిగి తెరిపించాలంటూ ఆందోళన బాట పడుతున్నారు. ఆదిలాబాద్ పట్టణ శివారులో ఏర్పాటైన సీసీఐ ఫ్యాక్టరీలో 1982 ఆగస్టు 15న సిమెంట్ ఉత్పత్తి ప్రారంభమైంది. సీసీఐకి సొంతంగా 870 ఎకరాలు ఉండగా మరో 2 వేల ఎకరాల భూమిని లీజుకు తీసుకుంది. ఫ్యాక్టరీలో సుమారు 4 వేల మంది ఉద్యోగులు, కార్మికులకు పనిచేసేవారు. 1984లో అప్పటి సీఎం ఎన్‌టీ.రామారావు, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి తివారీ చేతుల మీదుగా జాతికి అంకితం చేశారు. అప్పటినుంచి 1991 వరకు సిమెంట్ ఉత్పత్తి చేస్తూ దేశంలోని నలుమూలలకు సరఫరా చేశారు. 1991, 1992, 1993లో మూడేళ్ల పాటు వేల కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో ప్రభుత్వం లేవీ పద్ధతి (60 శాతం ప్రభుత్వ కొనుగోళ్లు)ని రద్దు చేయడంతో సీసీఐకి బడ్జెట్ కేటాయింపులు నిలిచిపోయాయి. దీంతో 1993 అక్టోబర్‌లో సీసీఐలో ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. ఫ్యాక్టరీని తెరిపించాలని ముప్పై ఏండ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నా ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదు. ముప్పై ఏండ్లుగా మూతబడిన ఫ్యాక్టరీ ఎన్నటికైనా తిరిగి ప్రారంభం అవుతుందని స్థానిక ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. కానీ సీసీఐ ఫ్యాక్టరీలోని యంత్రాలకు సంబంధించిన సామగ్రిని తుక్కు కింద అమ్మేందుకు కేంద్రం మార్చి 7న టెండర్లు ఆహ్వానించింది. సిమెంటు ఉత్పత్తికి వినియోగించిన యంత్రాల సామగ్రి, ఇతర అవసరాలకు వినియోగించిన ఇనుము, పాత వాహనాలు.. ఇలా మొత్తం 71 యంత్రాలు, భవనాల ఇనుప తుక్కు సామగ్రిని అమ్మేందుకు నిర్ణయించిన కేంద్రం, మొత్తం రూ.43.30 కోట్లతో టెండర్లు ఆహ్వానించింది. దీనిపై పెద్దఎత్తున వ్యతిరేకత రావడం, జిల్లాలో ఆందోళనలతో పాటు కార్మిక సంఘాలు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో యాజమాన్యం టెండర్ ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేసింది. కానీ ఎప్పటికైనా సీసీఐని అమ్మాలన్న ఉద్దేశంతోనే కేంద్రం ఉందంటూ జిల్లావాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే సీసీఐని కాపాడుకునేందుకు పార్టీలు, సంఘాలకు అతీతంగా ఉద్యమ బాట పడుతున్నారు. సీసీఐ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించాలంటూ మూడేండ్ల కిందే సీసీఐ సాధన కమిటీని ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు. ఇందులో భాగంగా పట్టణ బంద్‌తో పాటు దీక్షలు, రాస్తారోకోల వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. సీసీఐ ఫ్యాక్టరీ సామాగ్రిని తుక్కు కింద అమ్మేందుకు 2022లోనూ యాజమాన్యం టెండర్లు పిలిచింది. అప్పుడు ఆందోళనలు జరగడంతో ఆ ప్రక్రియ కాస్తా నిలిచిపోయింది. తాజాగా మరోసారి తుక్కు కింద అమ్మాలని నిర్ణయించడంతో సీసీఐ సాధన కమిటీ ఉద్యమబాట పట్టింది. ఇందులో భాగంగా రెండు రోజులుగా ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు చేస్తున్నారు. సీసీఐ పునరుద్ధరణపై ఎన్నికల సమయంలో బీజేపీ లీడర్లు హామీలు ఇస్తున్నారే తప్ప.. ఆచరణలో పెట్టడం లేదని, ఫ్యాక్టరీ పునరుద్ధరణలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు విఫలం అయ్యారంటూ ఆరోపిస్తున్నారు. ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే సీసీఐ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.



## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# రక్తదానం శిబిరం

**ఎంజీఎం, తెలంగాణ ముచ్చట్లు :**
ఎంజీఎం హాస్పిటల్ వరంగల్‌లో స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున యంజియం హాస్పిటల్ వరంగల్‌లో మెగా రక్తనా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ యంజియం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం " గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ " సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. యంజియం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్ బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు), కొత్తకొండ అరుణ్ కుమార్, బొట్టు కమలాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 105 మంది రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నము. ఈ కార్యక్రమంలో వరంగల్ యం.జి.యం హాస్పిటల్ సూపర్డెంట్ కిషోర్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, ఆర్ఎంఓ అంబి శ్రీనివాస్, యంజియం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆశాదేవి, బ్లడ్ బ్యాంక్ మోటివేటర్ మహేష్, వాగ్దేవి ఎన్ఎస్ఎస్ వాలంటరీస్, ఎస్‌పిఎఫ్ ఎస్సై తిరుపతి రెడ్డి, ఏఎస్ఐ ఆదినారాయణ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, శీలమంతుల అమర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, జాన్సన్, సంతోష్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, అనిల్, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, కుమారస్వామి, కృష్ణ, ప్రశాంత్, కిషోర్, రాజేష్, సాయి, సంపత్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను
# క్షేత్రస్థాయిలో పరిశీలన

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లా కేంద్రంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు సరస్వతి శిశు మందిర్ స్కూల్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రం నందు పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలలో 6853 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు, ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .

# దేశంలో భారీగా పెరుగుతున్న కోటీశ్వరులు

**ముంబై,తెలంగాణ ముచ్చట్లు :**
ఇప్పటి వరకు, మన దేశంలో 9 కోట్లకు పైగా ప్రజలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి (ఈజ25) ఆదాయ పన్ను రిటర్న్‌లుసమర్పించారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' విడుదల చేసిన తాజా డేటా ప్రకారం, నమోదిత ఆదాయ పన్ను చెల్లింపుదార్లలో కేవలం 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లు దాఖలు చేశారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' రిపోర్ట్ ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) మార్చి 16, 2025 వరకు దాఖలైన ఐటీఆర్‌లలో, దాదాపు ఐదు లక్షలకు మంది పన్ను చెల్లింపు దారులు రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్నట్లు ప్రకటి ంచారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, 4.69 లక్షల మంది వార్షిక ఆదాయం రూ. 1 కోటి దాటింది. అంటే, భారతదేశంలో ప్రస్తుతం ఉన్న కోటీశ్వరుల సంఖ్య 4.69 లక్షలు. ప్రస్తుతం, భారతదేశ జనాభా దాదాపు 144 కోట్లు. వీరిలో.. దాదాపు 14కోట్ల మంది రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ ఉన్నారు. అంటే, మొత్తం జనాభాలో రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ సంఖ్య 10 శాతం కన్నా తక్కువే. ఈ లెక్క ఇక్కడితోనే అయిపోలేదు. ఈ 14 కోట్ల రిజిస్టర్డ్ టాక్స్ పేయర్స్‌లో కూడా, రూ. 1కోటి ఆదాయం దాటిన వాళ్లు (కోటీశ్వరులు) 5లక్షల మంది కూడా లేరు. ఇది ఆశ్చర్యపరిచే విషయమే. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' సమాచారం ప్రకారం.. 3.89 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు రూ. 1 కోటి నుంచి రూ. 5 కోట్ల మధ్య వార్షిక ఆదాయాన్ని ప్రకటిం చారు. 36,274 మంది టాక్స్ పేయర్లు రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్య వార్షిక ఆదాయం ఉన్నట్లు నివేదిం చారు. 43,004 మంది రూ. 10 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్నట్లు వెల్లడించారు. దీంతో, ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక ఆదాయంగల పన్ను చెల్లింపుదారుల సంఖ్య (రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వాళ్లు) 4,68,658కి చేరుకుంది. ఆలస్య రుసుముతో కలిపి ఆదాయ పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 31, 2025. ఈ గడువుకు ఇంకా కొన్ని రోజుల సమయం ఉంది కాబట్టి, ఈ గణాంకాలు పెరుగుతాయని భావిస్తు న్నారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' లెక్కల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 9.11 కోట్లకు పైగా ప్రజలు ఎఖీలు దాఖలు చేశారు. భారతదేశంలో మొత్తం నమోదిత పన్ను చెల్లింపుదారుల సంఖ్య 13.96 కోట్లు. అంటే దాదాపు 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లను దాఖలు చేశారని అర్థం. ఎఖీ ఫైల్ చేసిన వాళ్లలో దాదాపు 8.56 కోట్ల మంది ఆ రిటర్న్‌లను ఈ-వెరిఫై చేశారు. ఆదాయ పన్ను విభాగం ఇప్పటి వరకు రూ. 3.92 లక్షల కోట్లను రిఫండ్ చేసింది.

**రాష్ట్రాల వారీగా...**
మహారాష్ట్రలో అత్యధికంగా 1.38 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లో 90.68 లక్షల రిటర్న్‌లు దాఖలు కాగా, గుజరాత్‌లో 87.90 లక్షల రిటర్న్‌లు దాఖలయ్యాయి. దిల్లీలో 44.45 లక్షల మంది ఐటీఆర్‌లు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో 30.76 లక్షల మంది, పంజాబ్‌లో 43.79 లక్షల రిటర్న్‌లు దాఖలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవ త్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 16, 2025 మధ్యకాలంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు గత ఆర్థిక సంవత్సరం (ఈజ24) ఇదే కాలంతో పోలిస్తే 16.2 శాతం పెరిగి రూ. 25.86 లక్షల కోట్లకు చేరుకున్నాయని ఆదాయ పన్ను విభాగం గతంలో ప్రకటించింది.

# కొల్లగొడుతున్న ప్రకృతి సంపద...

**ఆదిలాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ మొరం తవ్వకాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మొరం వ్యాపారులు కొంమంది స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేక కొందరు, కొన్ని ప్రాంతాలకే అనుమతులు తీసుకొని పలు చోట్ల అక్రమంగా మొరం తవ్వేస్తున్నారు. అధికారుల నిఘా కరువవ్వడంతో వ్యాపారస్తులు విచ్చలవిడిగా తమ దందాను కొనసాగిస్తున్నారు. ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న మొరం బాకాసుర్లు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న కోట్లు దండుకొంటున్నారు. ఎత్తయిన గుట్టలతో పాటు సమాంతరంగా ఉన్న గట్టి నేలలను ఇలా దేన్ని వదలకుండా ఇష్టానుసారంగా దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలోని బోథ్, తలమడుగు, తాంసి, నేరడీగొండ, భీంపూర్ బేలా, జైనథ్, అదిలాబాద్ రూరల్ మండలంలోని పలు ప్రాంతాలు, ఇచ్చోడ, వంటి ఏరియాలలో అక్రమ దందా కొనసాగుతున్నాయి. అక్రమంగ మొరం దందా చేస్తున్న వ్యాపారులు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. చెట్లు పుట్టలే కాదు పెద్దపెద్ద గుట్టలను సైతం వదలడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అక్రమంగా మొరం తవ్వేస్తూ నెల మట్టం చేసేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల మండలాల్లో మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి. దర్జాగా మొరం తవ్వకాలు చేపడుతున్న మొరం భకాసురులు కోట్లకు పడగేత్తుతున్నారు. ఫలితంగా విలువైన గుట్టలు, ప్రకృతి సంపద కనుమరుగు అవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అక్రమ మొరం తవ్వకలతో పలు ప్రాంతాల్లో గుంతలు ఏర్పడుతు న్నాయి. గ్రామ శివారుల్లోని ప్రభుత్వ భూముల్లో మొరం కోసం లోతుగా తన్వేస్తుండడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతు న్నాయి. దింతో ఈ గుంతల్లో వర్షపు నీరు నిండి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికి మొరం కోసం తవ్విన గుంతల్లో చిన్నారులు పడి మృతి చెందిన ఘటనలు చాలానే ఉన్నాయి. వన్య ప్రాణులు సైతం గుంతలలో పడి ప్రాణాలను కోల్పోతున్నాయి. ఇటీవల ఆదిలాబాద్ రూరల్ మండలం యపల్ గూడలో గుంతలో పడి ఓ బాలుడు మృతి చెందారు. బంగారు గూడ సమీపంలో గుంతలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడటంతో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఇలాంటి ఘటనలు పలు చోట్ల చోటుచేసుకున్నాయి. జిల్లాలో కొనసాగు తున అక్రమ్న మొరం తవ్వకాలను కడ్డడి చేయాల్సిన అధికారులు వ్యాపారస్తుల నుండి మామూళ్లు తీసుకుంటు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దింతో ఎలాంటి భయం లేకుండా మొరం బాకాసురులు నెలల తరబడి జేసీబీ, క్రేన్ ల సహాయంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటల పాటు మొరం ను తవ్వేస్తున్నారు. టిప్పర్ లలో తవ్విన మొరం ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ దందా ను కట్టడి చేయాల్సిన అధికారులు నామమాత్రంగా దాడులు చేస్తూ వ్యాపారస్థులకు సహకరిస్తున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడిగేవారు ఎవరు లేరు కదా అని విచ్చలవిడిగా తమ పని కానిచ్చేస్తు ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్నారు. గత పది సంవత్సరాల కాలం నుంచి తవ్వకాలు ఇంకా ఎక్కువగానే జరుగుతుండడం గమనార్హం. ఈ దందాను అడ్డుకునే

నాథుడే కరువయ్యాడు. రోజుకు వందల కొద్ది టిప్పర్లలో మొరంను తరలిస్తూ ప్రకృతిని కొల్లగొడుతున్నారు. మొరం భకానురులు చేస్తున్న ఈ ఆక్రమ తవ్వకాలపై అడ్డూ అదుపు లేకుండా పోయింది. పల్లెల్లో శివారు ప్రాంతాలన్నీ మొరం అక్రమ తవ్వకాలతో చెరువుల ను తలపిస్తున్నాయి ప్రకృతి సంపదను దోచుకుంటున్న మొరం భకాసురులపై ఇకనైనా ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించి కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైన ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద పెద్ద మొరం గుంతలు ఏర్పడే అవకాశం ఉంది.



## సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ
# కళాశాల విద్యార్థుల ప్రతిభ

**పెద్దపల్లి -తెలంగాణ ముచ్చట్లు :**
శాతవాహన యూనివర్సిటీ గురువారం ప్రకటించిన సెమిస్టర్ ఫలితాలలో బీకాం,బీఎస్సీ, బీబీఏ విభాగాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగిందని కళాశాల అదినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుడిది స్వర్ణ శీల 9.2, పొన్నం అక్షయ 9.06, ఎల్లంకి వైష్ణవి 9.0, పులిపాక సంతోషిని 9.18, సమీనా 9.06, తలారి సహస్ర 9.0, జాపతి అక్షయ 9.0, సందన వేణి మనీషా 9.0, కల్ల పెల్లి అక్షిత 9.0 ఎస్జిపిఏ సాధించడం జరిగింది.8.0 పైగా ఎస్జీపిఏ 72 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ అభినందిస్తూ ప్రతి సెమిస్టర్ లాగానే ఈ సెమిస్టర్‌లో కూడా చక్కటి ఫలితాలు సాధించాలని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్ , ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ధర్మారంలో ప్రశాంతంగా
# పదవ తరగతి పరీక్షలు



**ధర్మారం- తెలంగాణ ముచ్చట్లు :**
ధర్మారం మండలంలో శుక్రవారం నిర్వహించిన పదో తరగతి తెలుగు పరీక్షకు 756 మందికి గాను 755 మంది విద్యార్థులు హాజరయ్యారని, కేవలం ఒక్క విద్యార్థి మాత్రమే పరీక్షలకు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి పి.ప్రభాకర్ తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన 5 సెంటర్లలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు అయన తెలిపారు.

## ఆదరించు సేవాసమితి
# ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీ ప్రాంతానికి చెందిన అల్ల కొండ కుమార్ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆదరించు సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కుమార్ మరణించడంతో వారి కుటుంబ పరిస్థితులు దయనీయకంగా మారాయి. వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలుసుకుని ఆ కుటుంబానికి ఆదరించు సేవాసమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు కుటుంబానికి అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కంపాటి మురళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవత్వంతో ఇలాంటి వారికి ఎంతో కొంత ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఇప్పటివరకు దాతల సహకారంతో ఎంతోమంది నిరుపేదలకు, విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడే వారికి సేవా సమితి సహకరించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కంపాటి మురళి, వరద రాబర్ట్, శ్రీపతి రమేష్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని
# ఉపేక్షించేది లేదు

**జీడబ్ల్యూఎంసీ, తెలంగాణ ముచ్చట్లు :**
నీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం ఉర్సు కరీమాబాద్ వాటర్ ట్యాంక్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి నీటి సరఫరాలో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్త కుండా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని ఉర్సు కరీమాబాద్ వాటర్ ట్యాంక్‌లో నీటి సరఫరా నిలిచిపోయిందని తన దృష్టికి వచ్చిన వెంటనే తాను ఇక్కడికి రావడం జరిగిందని తెలుపగా వాల్వ్‌లో సమస్య కారణంగా నీటి సరఫరా ఆగిపో యిందని ఏఈ తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నీటి సరఫ రాలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులు స్పందించి ప్రత్యా మ్నాయంగా వాటర్ ట్యాంక్ పరిధిలో ఉండే కాలనీలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నీటి సరఫరాలో ఏర్పడే సమస్యల పరి ష్కారానికి పూర్తి బాధ్యత ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్ లదేనని ఇరువురు సమన్వ యంతో పనిచేసి ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడా లని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మోజమిల్ వర్క్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక అంశాలలో విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలి









**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలలో రాణించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్య ంలో స్ట్రెంథనింగ్ ఎఫ్ఎల్ఎన్ త్రు ఏఐ టూల్స్ వినియోగంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) సంబంధించిన అంశాలపై విద్యార్థులు కంప్యూటర్‌ను ఆపరేట్ చేస్తుండగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్, గణిత అంశాలకు సంబంధించిన విషయ పరిజ్ఞానం పెంపొందించేలా ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. పాఠశాలలో అదనపు అభి వృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలన్నారు. అదే విధంగా ఉన్నత పాఠశాలకు సంబంధించిన వివిధ తరగతి గదులు, కిచెన్ షెడ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల కొనుగోలు చేసిన క్రీడా సామాగ్రిని పరిశీలించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వచ్చి న పలువురు స్థానికులు సాగు, తాగు నీరుతో పాటు వీధిదీపాలు, దివ్యాంగుల పింఛన్, తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని చెప్పారు. అక్కడే ఉన్న ఎంపీడీవో వెంకటే శ్వర్లును స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**
కక్కిరాలపల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. అంగ న్వాడీ కేంద్రానికి సంబంధించిన వివరాలను స్థానిక అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఈ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలలోనికి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాల అన్నారు. ఈ సందర్భంగా వాసంతి, స్థానిక తహసీల్దార్ విక్రమ్ అధికారులతో పాల్గొన్నారు.

# ఇక ఇమ్మిగ్రేషన్స్ నిబంధనలు కఠినం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశంలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే 38 వేల మంది అక్రమ వలసదారులను వారి దేశాలకు పంపించారు. మరికొందరిని అరెస్టు చేసి జూల్లో పెట్టారు. ఇక ఇమ్మిగ్రేషన్స్ నిబంధనలు కఠినం చేశారు. తాజాగా వీసా జారీలో సవరణలు చేశారు. సరికొత్త వ్యవస్థను తీసుకురావాలని నిర్నయించారు. ఫారిన్ లేబర్ యాక్సెస్ గేట్వే వ్యవస్థలో ఐదేళ్ల కంటే పాత రికార్డులు, దరఖాస్తులను మార్చి 20 నుంచి తొలగించనున్నారు. దీంతో హెచ్?1బీ వీసా ప్రోగ్రామ్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయితాజా ఆదేశాల ప్రకారం, మార్చి 20 నుంచి ఐదేళ్ల కంటే పాత రికార్డులను సిస్టమ్ నుంచి తొలగిస్తారు. ఉదాహరణకు, 2020 మార్చి 22న ఒక దరఖాస్తుపై తుది నిర్ణయం వెలువడి ఉంటే, 2025 మార్చి 22న ఆ రికార్డు తొలగించబడుతుంది. ఉద్యోగులకు సంబంధించి ఐదేళ్ల కంటే పాత వీసా రికార్డులను మార్చి 19లోగా డౌన్‌లోడ్‌చేసుకోవాలని సంస్థలకు సూచించారు. లేకపోతే ఆ రికార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హెచ్?1బీతో పాటు తాత్కాలిక మరియు శాశ్వత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తులపై ఈ తొలగింపు ప్రభావం చూపనుంది. ఆఫీస్ ఆఫ్ ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ ఈ మార్పులకు సంబంధించి నోటీసులు జారీ చేసింది.ఇక వీసా కోసం త్వరలో యూఎస్ ఇమ్మిగ్రేషన్‌విభాగం కొత్త దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించనుంది. ఈ నిర్ణయం దరఖాస్తుదారులకు పారదర్శక సేవలు అందించేందుకేనని ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. అందుకే పాత రికార్డులను తొలగిస్తున్నామని వివరించింది. 2025 నుంచి హెచ్?1బీ వీసా జారీలో కొత్త విధానం అమలులోకి రానుంది. ఇకపై ఒక లబ్ధిదారు బహుళ దరఖాస్తులు సమర్పించినా, అవి ఒకే అప్లికేషన్‌గా పరిగణించబడతాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు 'కేంద్రీకృత?ఎంపిక ప్రక్రియ'ని అమలు చేస్తున్నట్లు యూఎస్ పౌరసత్వ, వలస సేవల విభాగం పేర్కొంది. కొన్ని సంస్థలు బహుళ రిజిస్ట్రేషన్ల ద్వారా లాటరీ విధానంలో అనుచిత లాభాలు పొందుతున్నాయని, దీన్ని అరికట్టేందుకు ఈ నిబంధనలు తీసుకొచ్చామని వెల్లడించింది.

# సికింద్రాబాద్‌లో పది పరీక్షలు

**సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఉదయం ఏడు గంటల నుండి విద్యార్థులు తల్లిదండ్రుల తో కలిసి పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. హాలు వద్ద ఏర్పాటుచేసిన బోర్డులో తమ హాల్ టికెట్ నంబరు ఈ తరగతి గదిలో కేటాయించారు అనే విషయాన్ని చెక్ చేసుకుని ఆత్రుతగా తమ తమ తరగతి గదులకు పరుగులు తీశారు. పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టికెట్లను పరిశీలించడంతోపాటు క్షుణ్ణంగా తనిఖీలు చేసి లోపలకు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులను అనుమతించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసులు సైతం ట్రాఫిక్కును క్లియర్ చేయడంతో పాటు విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు కలగకుం డా సహకరించారు. అంతేకాకుండా వారు పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్ల కార్డులు ప్రదర్శించారు.

# ముగింపు దిశగా యుద్ధం

**మాస్కో, తెలంగాణ ముచ్చట్లు**
అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌భారీ మెజారిటీతో విజయం సాధించారు. జనవరి 20న అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో అడుగు పెట్టారు. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి హామీలు నెరవేర్చడంపై దృష్టి పెట్టారు. వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, కానిస్టిట్యూ షనల్ ఆర్డర్స్ జారీ చేస్తున్నారు. మరోవైపు యుద్ధాలు ఆపేందుకు ఇటు రష్యా, ఉక్రెయిన్, అటు ఇజ్రాయెల్‌తో చర్చలు జరిపారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం చేయించారు. ఇప్పుడు రష్యా? ఉక్రెయిన్ యుద్ధం పూర్తిగా ఆపే ప్రయత్నంలో సక్సెస్ అయినట్లు కనిపిస్తోంది. వాషింగ్టన్ నుంచి వెలువడిన వార్తల ప్రకారం, ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని శాంతియుతంగా ముగించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అంగీకరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సుమారు రెండు గంటల ఫోన్ సంభాషణ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ తెలిపింది. ఈ సందర్భంగా ఇరు నేతలు శాశ్వత శాంతి స్థాపనతో యుద్ధానికి ముగింపు పలకాలని సంకల్పించారు. అమెరికా, రష్యా మధ్య సంబంధాలు మెరుగు పడాలని, ద్వైపాక్షిక సహకారం అవసరమని వారు ఒకరికొకరు వ్యక్తం చేశారు. రష్యా? ఉక్రెయిన్ యుద్ధం రెండు దేశాలకు తీవ్ర నష్టాలు మిగిల్చింది. అనేక ప్రాణాలు కోల్పోవడంతో పాటు భారీ నిధులు ఖర్చయ్యాయి. ఈ నిధులను ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే ఎంతో అభివృద్ధి సాధ్యమయ్యేదని వైట్‌హౌస్ అభిప్రాయపడింది. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు తలెత్తకుండా సామరస్య పూర్వక పరిష్కారాలతో ఈ యుద్ధాన్ని ఇప్పుడే ముగించాలని పేర్కొంది. యుద్ధ విరమణకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రంప్, పుతిన్ చర్చించారు. ముఖ్యంగా ఇంధన వనరులు, మౌలిక సదుపాయాలపై దాడులను ఆపడం, నల్ల సముద్రంలో కాల్పులను నియంత్రిం చడం వంటి అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సాంకేతిక సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని ట్రంప్ సూచించారు.

**ఇజ్రాయెల్ అంశం కూడా..**
ట్రంప్?పుతిన్ సంభాషణల్లో ఇజ్రాయెల్ అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఇరాన్ ఇజ్రాయెల్‌ను నాశనం చేసే స్థితిలో ఉండకూడదని ఇరు నేతలు అంగీకరించారు. అలాగే, వ్యూహాత్మక ఆయుధాల విస్తరణను నియంత్రిం చాలని చర్చించారు.

**పుతిన్ షరతు..**
అయితే, ఈ శాంతి ప్రక్రియకు పుతిన్ ఒక షరతు విధించారు. ఉక్రెయిన్‌కు విదేశీ సైనిక సాయం, నిఘా సమాచారం అందించడాన్ని పూర్తిగా నిలిపివేయాలని క్రెమ్లిన్ పేర్కొంది. ఈ షరతు ద్వారా వివాదం మరింత తీవ్రతరం కాకుండా రాజకీయ, దౌత్య మార్గాల్లో పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించింది. ట్రంప్ ఈ శాంతి కృషిని స్వాగతించినట్లు క్రెమ్లిన్ అభినందించింది. ఈ చర్చలు రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికే దిశగా ఒక అడుగుగా భావిస్తున్నారు.

# కేటీఆర్ పాదయాత్రకు సిద్ధం..?

మొదటి పేజీ తరువాయి
హరీశ్ రావు ఒకరు. పార్టీ ట్రబుల్ షూటర్‌గా ఆయనకు పేరు ఉంది. కేసీఆర్ పార్టీపరంగా అప్పగించే ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించడంలో దిట్ట. పార్టీలో ఏ సంక్షోభం వచ్చినా దాన్ని చల్చార్చేది హరీశ్ రావేనని పార్టీ నేతలు చెబుతారు. అటు పార్టీ సీనియర్లను, జూనియర్లను సమన్వయం చేస్తూ పార్టీకి అనుసంధానకర్త పాత్ర పోషిస్తారని టాక్. పార్టీలో కేటీఆర్ కన్నా హరీశ్‌రావే సీనియర్. అయితే కేటీఆర్‌కు ప్రమోషన్ ఇచ్చిన కేసీఆర్ హరీశ్ రావు పాత్ర మాత్రం తేల్చలేదు. మరి ఇప్పుడు గులాబీ సంబరాల సన్నాహక సభలకు కేవలం కేటీఆర్ ఒక్కరే వెళ్తారా... లేక హరీశ్ రావు కూడా జిల్లాలు పర్యటిస్తారా అన్న స్పష్టత ఇంకా లేదు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు, పార్టీ సభ్యత్వ నమోదు, ఏప్రిల్ 27 నాటి బహిరంగ సభ నిర్వహణకు టైం లేదు. దీంతో జిల్లాల పర్యటన బాధ్యతలు హరీశ్‌రావుకు కూడా అప్పగిస్తారా అప్పగించరా అన్న ఉత్కంఠ నెలకొంది. సాధారణంగా భారీ బహిరంగ సభలను విజయవంతం చేసే బాధ్యతలను హరీశ్ రావుకే ఎక్కువగా కేసీఆర్ అప్పగించిన సందర్భాలు ఉన్నాయి. వాటిని విజయవంతం చేసిన చరిత్ర హరీశ్ రావుకు ఉంది. ఏప్రిల్ 27వ తేదీ భారీ బహిరంగ సభ బాధ్యతలు హరీశ్ రావుకే అప్పగించవచ్చున్న వార్తలు వస్తున్నాయి.పార్టీలో ఉద్యమం నాటి నుంచి తనకుంటూ ప్రత్యేక పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్సీ కవితకు అప్పగించే బాధ్యతలు ఏంటనే మరో చర్చ నలుగుతోంది. మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చినప్పటి నుంచి కవిత దూకుడుగా రాజకీయాల్లో పాల్గొంటున్నారు. ఎస్సీ, బీసీ వర్గాల సమస్యలు, డిమాండ్లపై సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీకి కౌంటర్లు ఇస్తూ పార్టీని బలోపేతం చేసే విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమెకు కూడా ఎలాంటి పార్టీ పదవి ఇవ్వలేదు. కేటీఆర్‌కు పార్టీలో లీడింగ్ పోజిషన్ ఇచ్చిన కేసీఆర్, హరీష్ అండ్ కవితకు అప్పగించే బాధ్యతలు ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. వీరంతా కేసీఆర్ కుటుంబ సభ్యులే. అయినా ఉద్యమాలు చేశారు. రాజకీయాల్లో కూడా ప్రూవ్ చేసుకున్నారు. పార్టీ క్యాడర్‌పై ఈ ముగ్గురి ప్రభావం చాలా ఉంటుంది. అందుకే హరిష్‌రావు, కవితకు భవిష్యత్ ఏంటని పార్టీలో వారి పాత్ర గురించే అందరూ ఎదురు చూస్తున్నారు..?

# మానవుల మనుగడకు అడవులే ఆధారం

**ఖానాపూర్, తెలంగాణముచ్చట్లు :**
ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ, స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలోని పాఖాల్ చెరువు అడవి ప్రాంతంలోని బయోడైవర్సిటీ పార్క్ పరిసరాలలో వనదర్శిని కార్యక్రమంలో భాగంగా అడవిశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా, సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ పారిశ్రామికీకరణ, పట్టణీ కరణలతో అడవులు అంతరించిపోతున్నాయని దానివల్ల కాలుష్యం ఆందోళనకరంగా పెరిగి ఆక్సిజన్ లేక పట్టణాలలో మనుషులంతా ఉక్కిరి బిక్కిరై వాహనాలు కూడా తిరుగలేని స్థితి వచ్చిందని అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎంత పకడ్బందీగా అడవుల నరికివేతను కాల్చివేతను ఆపినా మనకు సరిపోయే 33% అడవులు లేక కేవలం 24 శాతం మాత్రమేమిగిలాయని అన్నా రు. డిల్లీ లాంటి పట్టణాలలో ఇప్పటికే సరి సం ఖ్య బేసీ సంఖ్య విధానంతో వాహనాలకు తిరగ డానికి పరిమితి విధించినారు. ఇంకా రాబోయే రోజుల్లో ఆందోళనకరంగా పెట్రోలు డీజిల్ లాగా ఆక్సిజన్ బంకుల్లో మనం ఆక్సిజన్ కొనే రోజులు రాకుండా జాగ్రత్త పడాలని కోరినారు. తర్వాత ఏఎస్ఆర్ సంస్థ ప్రతినిధి ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ అడవులలో ఎంతో అమూల్యమైన అటవీ సంపద ఔషధ మొక్కలు మరియు అటవీలో జీవించే ఎన్నో వన్యమృగాలు నశించిపోతున్నాయని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.తర్వాత స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులంతా పర్యావరణంపై సకల జీవుల ప్రాణానికి ఆధారమైన అడవులను సంరక్షించుటపై పూర్తి అవగాహన కలిగి ఇతరులకు కూడా చెప్పాలని కోరినారు.చివరగా జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మాట్లాడుతూ మనం పీల్చే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను చెట్లు పీల్చుకుని ఆక్సిజన్ను సకల జీవులకు అందిస్తున్నాయని అందుకే చెట్ల విలువను తెలుసుకొని అందరూ ఒక చెట్టు బోతే 10 చెట్లు నాటాలని ఆశయంతో ఉండాలని ఇంకా ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ సైనిక్ స్కూల్ ఎన్‌సిసి విద్యార్థులుతో కలసి పీ ఈ టి వెంకటేష్, పాఖల్ బేస్ క్యాంపు ఇన్చార్జి విజయ్,శివ, వెంకట్రామ నరసయ్య మరియు సైనిక్ స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు





# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్..

**- రెవెన్యూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి-తెలంగాణ ముచ్చట్లు :**
మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవోలు, సంబంధిత తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలాలలో ఉన్న ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎల్ఆర్‌యూపి కార్యక్రమంలో జరిగిన పొరపాట్ల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమం కింద జిల్లా మండల స్థాయిలలో మనకు వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలపై ఉన్న కోర్ట్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ భూ సమస్యలపై మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రత్యేక నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, కోర్టు కేసులు, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వ భూముల సంరక్షణ, ఎల్.ఆర్.యూ.పి సవరణ వంటి పనులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్, బి.గంగయ్య, కలెక్టరేట్ సూపరిండెంట్‌లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధులు నిర్వహిస్తున్న కార్మికుల ప్రివెంట్ అరెస్టు చేయడం సరికాదు



**- సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.**

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**
విధులు నిర్వహిస్తున్న కార్మికులను ప్రివెంట్ అరెస్టు చేయడం సరికాదని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అరెస్టుల పేరుతో పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, పాలకుర్తి,ఎన్టిపీసీ, గోదావరిఖని, 8వ కాలనీ,మంథని, రామగిరి పట్టణ, మండలాల్లోని విధులు నిర్వహిస్తున్న మునిసిపల్, గ్రామపంచాయతీ, అంగన్వాడి, రైస్ మిల్ ఆపరేటర్స్, ఎన్టీ పీసీ,సింగరేణి రంగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులను ముందస్తు అరెస్టు పేరుతో పోలీస్ స్టేషన్లో నిర్బంధిం చడాన్ని సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు . హమాలి, భవన నిర్మాణం, ఆటో, బీడీ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్ కార్యక్రమం పిలుపు ఉంటే ఆ రంగాలకు సంబంధం లేని వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగులు తమ డ్యూటీలు చేసుకుంటున్న క్రమంలో అరెస్టు లు చేసి విధులకు ఆటంకపరచడం ఎంతవరకు సరైందో ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికైనా పరిశీలించుకోవాలి. రాబోయే రోజుల్లో ఇలాం టి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఐటియూ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేదంటే కార్మికుల్లో, ఉద్యోగుల్లో రాష్ట్ర ప్రభు త్వం మరింత అబాసు పాలవుతుందని ,విధులకు ఆటంక పరుస్తున్న అధికారులు ప్రభుత్వ యంత్రాంగంపై ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.

# పిడుగు పాటుకు గెదె మృతి

**ధర్మారం- తెలంగాణ ముచ్చట్లు :**



ధర్మారం ముండలం మేడారం గ్రామానికి చెందిన కట్ట నర్సింగంకు చెందిన గెదె తన ఇంటి వద్ద పిడుగు పాటుతొ మృతి చెందిందని అవేదన వ్యక్తం చేశారు. 35 , 000 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమను అదుకొవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పున్నేలు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

**చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్**

పున్నేలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా పాఠశాల ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చలివేంద్రం నిర్వహణ బాగుండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ రెడ్డి, అశోక్, పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించేలా కృషి



**ఆర్‌బిఎస్‌కేలు వేసవి కాలంలో అంగన్వాడి కేంద్రాలలో పర్యటించాలి**

**ఏప్రిల్ నెలలో బీ.పి, మధుమేహం వ్యాధిగ్రస్తులకు జీవన విధానం మార్పు పై అవగాహన కల్పన**

**టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు :**

**వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ క్షయ శిబిరం, ఎన్‌సిడి సర్వే చాలా బాగా జరిగిందని కలెక్టర్ అభినందించారు. గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు నమోదు కాని గ్రామాలలో కూడా పర్యటించి టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రామాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.
క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తించేందుకు చేపట్టిన సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధు మేహం వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్ నెలలో జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉన్న నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తూ అక్కడి పిల్లల ఎదుగుదలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వేసవి కాలంలో వడ గాల్పుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రచారం చేయాలని అన్నారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వైద్య శాఖ అధికారులు స్థానిక మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అందే పాలాటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కొందరు సమావేశానికి హనుమకొండకు వెళ్ళగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రావును అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్ల డబ్బాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను సబ్ సెంటర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది సేవలను అందించాలన్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**మొగుళ్ళపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
మొదటి రోజు పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి తెలిపారు. శుక్రవారం మండలంలోని మొగుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 170కి 170 విద్యార్థులు, మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96కి 96 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 100శాతం పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరైనారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు పరిచి, బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**మొగుళ్ళపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన నిర్వహిస్తుందని మొగుళ్ల పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.రైతులకు, యువకులకు, మహిళలకు లాభం చేకూరస్తూ. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించెందుకు ఉతమిచ్చే దిశగా. అన్ని రంగాల శ్రేయస్సు పరమవదిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం అభినందనీయమని. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా చేయడమనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం కంటే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో చూపారని. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపిన ఘనత సీఎం సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు.

# మాజీ ఉప సర్పంచిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**మొగుళ్ళపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
మండలంలోని ఇస్సిపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎండిగా నరసింహారావు మాతృమూర్తి కీర్తిశేషులు ఎండిగా రాంబాయి. ఇటీవల మరణించగా శుక్రవారం వారి స్వగ్రామం వాగోడ్డుపల్లిలో ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. అయన వెంట మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూజ కోసం వెల్లిన భక్తుడు విద్యుత్ షాక్‌తో మృతి

**మొగుళ్ళపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
మండంలోని ఒక ఆలయంలో పూజ చేసేందుకు వెల్లి విద్యుత్ షాక్ గురై శుక్రవారం భక్తుడు మృతి చెందగా ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబందించి మొగుళ్ళపల్లి ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు. మొగుళ్ళపల్లి లోని ఆరెపల్లె వీధిలో నివాసం ఉంటున్న(మృతుడు) కనుకుంట్ల పెద్ద వీరయ్య (68)సమీపంలోని హను మాన్ ఆలయంలో ప్రతి రోజు ఉదయం పూజ చేసేవా డు రోజు మాదిరిగానే శుక్రవారం ఆలయం శుభ్రం చేసేక్రమంలో ఆలయంకు పైన రేకులకు విద్యుత్ సర్వీస్ వైర్ షార్ట్ సర్క్యూట్ కాగా ఆలయ మండపనికి, గేటుకు విద్యుత్ సరఫరా జరిగిందని గుడిలోనికి వెళ్లేందుకు గేటును తీసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై మృతుడు పెద్ద వీరయ్య అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని మృతుడి కొడుకు కనుకుంట్ల రాజవీరు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు మొగుళ్ళపల్లిపల్లి ఎస్సై బి. అశోక్ తెలిపారు.

# ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

**- తొలి రోజు 99.87శాతం మంది విద్యార్థులు హాజరు**

**- 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు .శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండ లంలోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టె ంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శి ంచారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## 'హలో బీసీ..చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన హన్మకొండలోని బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా తెలంగాణలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతు అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం ద్వారా ఆమోదించాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ లతో ఈనెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బీసీ విద్యార్థులు, బీసీ యువత, బిసి మహిళలు, బీసీ ఉద్యోగస్తులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ అరగంటి నాగరాజ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజా దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెల శోభారాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, సులోచన, ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్ధకం

**హన్మకొండ, మార్చి 21(న్యూస్ 10):**

దేశంలోని విభిన్న జాతులు, కులాలు, మతాలు, బహుళ సంస్కృతి, సాంప్రదాయాలతో కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ కేవలం సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు ద్వారానే సాధ్యమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు మరియు ప్రజాస్వామ్యం" అనే అంశంపై జాతీయ సెమినార్ రాజానీతీ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ జి. హరగోపాల్ కీలకోపన్యాసం చేసి మాట్లాడుతూ నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు తెచ్చి సమాజాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. చైతన్యయూతమైన ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు. నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్ శక్తుల ధన ప్రలోభాలకు లోనై ఓటర్లను ప్రభావితం చేయటం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదకరమన్నారు. "ఒకే దేశం -ఒకే ఎన్నిక" భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతీయ సమాజానికి నష్టకరమన్నారు. రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు ఓటర్లను ఆకర్షించడానికి ఉపయోగపడుతున్నప్పటికి వాటి అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోందన్నారు. 1960 దశకం చివరి నుండి దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరిగిందన్నారు.

1991 నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, గ్లోబలైజేషన్ ప్రభావాలతో సమాజంలో మానవీయ సంబం ధాలు కనుమరుగై, మార్కెట్ సంబంధాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశా రు. నేటితరం విద్యార్థులు సమాజ అభివృద్ధి బాధ్యతను, ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుల్బర్గా యూనివర్సిటీ యాక్టింగ్ వి.సి. ప్రొఫెసర్ జి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల తో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, ప్రజల అవసరాల కనుగుణమైన పాలనా అందిస్తేనే ప్రాంతీయ ప్రభుత్వాలకు, సంకీర్ణ ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ వి.రామచంద్రం (కె.యు. రిజిస్ట్రార్), గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ టి.మనోహర్( కె.యు. ప్రిన్సిపాల్), ప్రొఫెసర్ జోష్ జార్జ్ (ముంబై యూనివర్సిటీ), డాక్టర్ జి.కృష్ణయ్య (బి.ఓ.ఎస్. రాజనీతి శాస్త్ర విభాగం)లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యా పకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరా జు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సంజీవ్ ,డాక్టర్ లలిత కుమారి, పాల్గొన్నారు.




## విద్యా రంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7.5% నిధులు కేటాయించడం విద్యారంగానికి అన్యాయం చేయడమేనని జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో జరిగిన జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా నిర్మాణ జనరల్ బాడి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ హామికి విరుద్ధంగా తాజా బడ్జెట్ కేటాయింపులో నిధులు కేటాయించారని అన్నారు. విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రొఫెసర్ కొఠారి కమిషన్ నివేదిక చెప్తుంటే కనీస నిధులు కూడా కేటాయించకపోవడంతో కాంగ్రెస్ సర్కార్‌కి విద్యారంగంపై గల ప్రాధాన్యతను టెలుపుతుందని అన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయా లకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ప్రతిపా దనలకు సవరణలు చేసి విద్యారంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర సహాయ కార్య దర్శి మందా సురేష్ మాట్లాడు తూ గత మూడేండ్లుగా విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు రూ. 7000 వేల కోట్ల పెండిం గ్‌లో ఉన్నాయని ,తక్షణమే ఆ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభిస్తూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

### నూతన జిల్లా కమిటీ ఎన్నిక

జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దుర్గం సారయ్య, ప్రధాన కార్యదర్శి బాషబోయిన వేణు రాజ్, ఉపాధ్యక్షులుగా శివ కుమార్, సహాయ కార్యదర్శిగా మహ్మద్ కలాం, కోశాధికారిగా నవీన్, సభ్యులుగా వంశి, అనుష, సిద్ధూ,ప్రశాంత్, రిషి, అరవింద్, రాం చరణ్, కార్తీక్, విక్రమ్, తదితరులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జి సిగ్గుచేటు: పీడీఎస్‌యూ




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఈరోజు పిడిఎస్యు ఆధ్వర్యంలో తలపెట్టిన చలో అసెంబ్లీ సందర్భంగా పిడిఎస్‌యూ విద్యార్థి సంఘ నాయకులను విచక్షణారహితంగా కొడుతూ అక్రమ అరెస్టు చేసి నిర్బంధించారు. ఈ అరెస్టులను ఖండిస్తూ పిడిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో, గురుకులాలలో, మెడికల్ కళాశాలలో, నర్సింగ్ కళాశాలలో, నూతనంగా ఏర్పాటు చేసిన పాలిటెక్నిక్, జేఎన్టీయూ కళాశాలకు నూతన భవనాల నిర్మించడానికి బడ్జెట్ కేటాయించకుండా కేవలం 7.57 కేటాయించడం సరైనది కాదని ఇది విద్యా వ్యతిరేక బడ్జెట్ అని ఆరోపించారు అసెంబ్లీలో బడ్జెట్ను సవరించి విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను నీరు కార్చే కుట్ర జరుగుతుందని అలాగే నూతన జాతీయ విద్యా విధానాన్ని 2020ని,యు జి సి నూతన ముసాయిదాకు మరియు డి టెన్షన్ విధానాలను వ్యతిరేకిస్తూ తెలంగాణలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడో గ్యారంటీ కిందఇచ్చిన ప్రజాస్వామ్య పాలన సిగ్గుపడే విధంగా ఉస్మానియా యూనివర్సిటీలో విసి జారి చేసిన సర్కులర్ ఉందని ఇలాంటి విధానాలు అప్రజాస్వామ్యానికి నిదర్శనం అని ఈ సర్కులర్‌ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అసెంబ్లీ ముట్టడిలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ జిల్లా నాయకులు రాజేష్ వివిధ జిల్లాల నాయకులను అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని కంచన్ బాగ్, చంద్రయాన్ గుట్ట పోలీస్ స్టేషన్లాకి తరలించడం జరిగిందన్నారు.

## బడ్జెట్‌ను నిరసిస్తు తలపై బండరాళ్లతో దివ్యాంగుల వినూత్న ఆందోళన



**సూర్యాపేట, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వని ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి మంత్రి బట్టి విక్రమార్క తీరు దురదృష్టకరమణి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కందగట్లలో బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి పైసా నిధులు కేటాయించకుండా వికలాంగుల సమాజాన్ని చిన్న చూసిన రాష్ట్ర బడ్జెట్ మంత్రి భట్టి విక్రమార్క తీరును నిరసిస్తూ బండ రాళ్లను తలపై పెట్టుకోని సంఘం నేతలతో కలిసి వినూత్న నిరసన తెలిపి బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. అనంతరం గిద్దె రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది వికలాంగులు అంగవైకల్యంతో బాధపడుతూ అణగారిన వర్గంగా అవమానాలను ఎదుర్కొంటూ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం చాలీచాలని పెన్షన్ల పెంపుదల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తుంటే అవిటితనంతో బాధపడే తమ బాధలను తమ ఓట్లతో అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ గుర్తించి అక్కున చేర్చుకోవాల్సింది పోయి ఉన్న అవకాశాలను సైతం అణచివేస్తూ వికలాంగుల సంక్షేమాన్ని వికలాంగుల సంక్షేమ శాఖను నామ రూపాలు లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న తీరు తమను ఆవేదనకు గురిచేస్తుంది అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే 6000 పెన్షన్ ఇస్తామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళ శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని అనేక హామీలు ఇచ్చి వికలాంగుల సమాజాన్ని నమ్మించి వికలాంగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ అభివృద్ధికి తమ సంక్షేమానికి పాటుపడకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. బడ్జెట్ను సవరించి వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ముందుకు రావాలని లేనిపక్షంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం సీనియర్ నాయకులు తలారి సహదేవుడు ఆకారపు వెంకన్న ఓంటేపాక ముత్తయ్య సంఘం ఆత్మకూరు మండల నాయకులు ఆరూరి బాబు సంఘం నాయకులు మేకల వెంకన్న భువనగిరి వెంకన్న గుమ్మడిల్లి ఆంజనేయులు శ్రీరాముల లింగయ్య జక్కల నరసమ్మ వడ్డేపల్లి మల్లయ్య గోగుల కలమ్మ లక్ష్మమ్మ భద్రమ్మ శ్రవణారెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజయం మంద కృష్ణ మాదిగదే




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

ఎస్సీల వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులది మాదిగ జాతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి పోరాటాన్ని నడిపిన మాదిగ జాతి నాయకుడు మంద కృష్ణ మాదిగదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఎస్సీల వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ఈరోజు లష్కర్ సింగారంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన విజయోత్సవాల్లో గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ 1994లో ఎస్సీల వర్గీకరణ కోసం రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాటా కోసం మంద కృష్ణ మాదిగ నాయ కత్వంలో ఏర్పాటైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగలు చేస్తున్న పోరాటంలో పొన్నాల సురేందర్ మాదిగ నుండి మొదలుకుంటే భారతి మాదిగ వరకు ఎంతోమంది మాదిగ బిడ్డలు వర్గీకరణ కావాలని ఆత్మ బలిదానాలు చేసుకున్నారని అలాంటి మాదిగ అమరవీరులకు ఈరోజు వర్గీకరణ అయినం దుకు వారికి ఘనమైన నివాళులు అర్పించామన్నారు. వర్గీకరణ విజయం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని కేవలం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో అధికారంలో ఉంది కాబట్టి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగ జాతి 30 సంవత్సరాల పైగా అలుపెరుగకుండా పోరాటం చేసిందని , ప్రాణ త్యాగం చేశారని లాఠీ దెబ్బలు తిన్నారని ఎంతోమంది మీద కేసులు అయితే జైల్ల పాలు అయ్యారని మరియు ఎమ్మార్పీఎస్ మీద మందకృష్ణ మాదిగ మీద పాలకులు ఎంత కుట్రలు చేసినా కూడా అన్నిటిని తట్టుకొని ఈరోజు విజయం సాధించామని ఈ విజయానికి సహాయ సహకారాలు అందించిన ప్రధానమంత్రి మోడీ ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా నిలిచిన యావత్తు సమాజానికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎర్ర వరదరాజు మాదిగ , అధ్యక్షులు ఎర్ర రాము మాదిగ , డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు ఆల్వాల ఎల్లేశ్ మాదిగ , సిపిఎం నాయకులు దామెర సుదర్శన్ మాదిగ ,ఎర్ర అశోక్ మాదిగ ,అల్వాల కోటేష్ మాదిగ ,నద్దునూరి సురేంద్ర మాదిగ ,కిన్నెర సాగర్ మాదిగ ,ఎర్ర నవీన్ మాదిగ ,మునిగాల సుధాకర్ మాదిగ ,ఆలువల విజయ మాదిగ ,నమ్మక్ పాషా , మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లికి మంగళ హారతులు సమర్పణ

**చిన్నకోడూర్, తెలంగాణ ముచ్చట్లు:**

మండల కేంద్రంలోని గంగమ్మ తల్లికి 23వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మంగళ హారతులు, బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మంగళ హారతులు, బోనాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుళ్ళు, శివ సత్తుల పునకాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కొబ్బరి కాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తమ పిల్లాపాపలను సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదాన వితరణ చేశారు.కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు.

### గంగమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నకోడూరు మండల కేంద్రం లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గంగమ్మ తల్లి జాతర మహోత్సవనికి కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకటేష్, సంఘము సభ్యుల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలతో చిన్నకోడూరు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషలతో ఉండాలని పాడి పంటలు అభివృద్ధి చెందాలని గంగదేవిని వేడుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదలు స్వికరించారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ చొరవతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గంగపుత్ర సంఘము సభ్యులకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఎస్సి సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు మాసం శేషు, ఉడుత వేణు, ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లారీలు ఢీకొని ఇద్దరికీ గాయాలు ఆస్పత్రికి తరలించిన పోలీసులు



**వర్ధన్నపేట, తెలంగాణ ముచ్చట్లు:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్తున్న యాష్ లారీ ఆగి ఉన్న బొగ్గు లారిని ఢీకొట్టింది. దీంతో ఢీ కొట్టిన లారీలోని డ్రైవర్ తీవ్ర గాయాల పాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇదిలా ఉండగా ఇసుకను అక్రమంగా తరలించకుండా గత నెల రోజులుగా ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట ఎస్సై చందర్ వరంగల్ ఖమ్మం హైవేపై అర్ధరాత్రి మూడు గంటల ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ చెక్ పోస్టు వద్ద తన వాహనంతో ఆగి ఉన్నాడు. ఈతరుణంలోనే ఈ ప్రమాదం జరగడంతో 100 మీటర్ల దూరంలో ఉన్న పోలీసులు హుటాహుటిన ప్రమాద సంఘటన స్థలానికి వెళ్లి గోల్డెన్ అవర్‌లో జెసిబిల సహాయంతో ఢీ కొట్టిన లారీని విడదీసి అందులో గాయాలపాలైన ఇద్దరిని అంబులెన్స్ సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. దీంతో ప్రాణా నష్టం తప్పిందని స్థానికులు పోలీసుల సేవల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రమాదంలో రెండు లారీలు మాత్రమే ఉన్నాయని నాలుగు లారీలు ఉన్నట్లు వస్తున్న వార్తలను నమ్మవద్దని సూచించారు. ప్రమాద పరిస్థితిని పూర్తిగా తెలుసుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని వివరించారు. ఇప్పటికి లారీ డ్రైవర్ ఫిర్యాదు మెరకూ నిర్లక్ష్యంగా వచ్చి ఢీ కొట్టిన లారీ పై కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

# ఓయూ రిజిస్ట్రార్ జారీచేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సదస్సులు, సెమినార్లు, ధర్నాలు నిర్వహించడంపై నిషేధం విధిస్తూ ఓయూ రిజిస్ట్రార్ జారీచేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పిడిఎస్‌యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, డిమాండ్ చేశారు. శుక్రవారం కెయు మొదటి గేటు ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపటం జరిగింది. ఈ సందర్భంగా వి. కావ్య మాట్లాడుతూ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో విద్యార్థి ఉద్యమాలపై ఆంక్షలు అప్రజాస్వామికమని, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కులకు పూర్తి విరుద్ధమని అన్నారు. ఉస్మానియా వేదికగా ఎన్నో ప్రజాస్వామిక ఉద్యమాలు కొనసాగాయాని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉస్మానియా యూని వర్సిటీ పాత్ర మరువలేనిదని అన్నారు.




తక్షణమే విసి సంబంధిత యూనివర్సిటీ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఓయూ రిజిస్ట్రార్ జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్‌యు. ఇతర విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు.కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు పి. అనూష, గణేష్, యూనివర్సిటీ నాయకులు శ్రీజ, నాగరాజు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల వేలాన్ని నిలిపివేయాలి: ఏబీవీపీ



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపివేయాలని, వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే యూని వర్సిటీలపై కక్ష్య కట్టిందని, వాటి భూములను కాజేసి తన అనుయాయులకు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా ఉంటుందో తన చర్యల ద్వారా రేవంత్ రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. గతంలో విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు వ్యతిరేకించినా అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హై కోర్టు నిర్మాణం పేరిట 100 ఎకరాలు లాక్కునారని, ఇప్పు డు డెవలప్మెంట్ పేరుతో 400 ఎకరాల హెచ్‌సీయూ భూములు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఎంతో ప్రతిష్ఠాత్మకమైన హెచ్‌సీయూ, అగ్రికల్చర్ యూనివర్సిటీల పైనే కన్నేసిన రేవంత్ రెడ్డి నిర్బంధాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం మిగతా యూనివర్సిటీల పై కూడా కన్నేసిందని విద్యార్థులు మేల్కొని ఉద్యమాలకు సిద్ధం కావాలని, లేకపోతే యూనివర్సిటీలకు మనుగడ ఉండదన్నారు. ప్రభుత్వం వెంటనే వేలాన్ని నిలిపి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు మేరుగు. సాయి కుమార్, ఇంచార్జ్ నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు అంబాల కిరణ్, ప్రశాంత్, పూజ, శివ, రాజ్ కుమార్, సాయి ప్రియ, అభి, ఫణీంద్ర, చంద్రశేఖర్, జగత్ కృష్ణ, విష్ణువర్ధన్, వంశీ, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి తెలంగాణ ముచ్చట్లు :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మామునూరు బెటాలియన్ సమీపంలోని ఫైరింగ్ రేంజ్‌లో జయశంకర్ జిల్లాలోని పోలీసు అధికారులు ఈ ఏడాదికి సంబంధించిన ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ సాధనలో ఎస్పీ కిరణ్ ఖరే, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పిస్టల్‌తో, ఏకే 47, ఇన్సాస్, వివిధ ఆటోమేటిక్ వెపన్లతో ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధికారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంచుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ఫైరింగ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మంచి మెలకువలు చేర్చుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమైనవన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, డి.ఎస్.పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఋణ మార్పిడిపై అవగాహన సదస్సు




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు మరియు హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా ఋణ మార్పిడి – అవగాహన సదస్సును హనుమకొండ న్యాయ సేవాసదనంలో నిర్వహించారు. ఈ సదస్సులో వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే మరియు హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, రైతు సంఘాల అధ్యక్షులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. సాయి కుమార్ మాట్లాడుతూ "ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నుంచి తీసుకున్న రుణభారం తగ్గాలంటే బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని లబ్ధి పొందాలని సూచించారు. రైతులు తమ ప్రైవేట్ అప్పుల గురించి బ్యాంకులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇస్తారన్నారు. దీంతో పాత ప్రైవేట్ అప్పులను పూర్తిగా తీర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పును తక్కువ వడ్డీతో సులభ వాయిదాల్లో చెల్లించాలని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ "రైతులకు మేలు చేయడానికే బ్యాంకులు ప్రవేశపెట్టిన డెబ్ట్ స్వాపింగ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తాగునీటి కోసం కేంద్రం నిధులు కేటాయించాలి

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :** మూసీ ప్రక్షాళనకి, మురుగునీటి శుద్ధికి, శుభ్రమైన తాగునీటి కోసం కేంద్రం నిధులు కేటాయించాలని ఎంపీ ఈటల రాజేందర్ పార్లమెంట్‌లో కోరారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు గ్రాంట్ల డిమాండ్లపై మాట్లాడే అవకాశం కల్పించిన సందర్భంలో ఆయన మాట్లాడుతూ వేగవంతమైన పట్టణ విస్తరణతో, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు మరియు సేవలను అందించడంలో ఇబ్బంది పడుతు న్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ సవాలును గుర్తించి, స్మార్ట్ సిటీస్ మిషన్ మరియు అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫోర్మషన్) కింద పారిశుధ్యం, సురక్షితమైన తాగునీటి సౌకర్యాల కోసం వేల కోట్ల రూపాయలను కేటా యించడం ప్రశంసనీయం అన్నారు. అదే స్ఫూర్తితో తన పార్లమెంటరీ నియోజకవర్గం తెలంగాణలో అతిపెద్ద



మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటైన మల్కాజ్‌గిరిలో వివిధ నగరాలు మరియు రాష్ట్రాల నుండి ప్రజలు జీవనోపాధి కోసం వలస వెళ్ళే ప్రధాన పట్టణ కేంద్రంగా మారిందన్నారు. వేగంగా పెరుగుతున్న జనాభా ప్రస్తుత మౌలిక సదుపాయాలపై తీవ్ర ఒత్తిడిని కలిగించింది, దీనివల్ల స్థానిక అధికారులు పెరుగు తున్న డిమాండ్లను తీర్చడం కష్టతరం చేసింది. అందువల్ల, పారిశుద్ధ్య ప్రాజెక్టులకు మరియు తాగు నీటి సౌకర్యాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. హైదరాబాద్‌లోని సరస్సులు మురుగునీటి తో కలుషితం కావడం వల్ల నగరం పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. ఒకప్పుడు ఈ నగరాన్ని సరస్సుల నగరం అని పిలిచేవారు. హుస్సేన్ సాగర్‌తో సహా దాని నీటి వనరులు అన్ని మురుగునీటి ప్రవాహాలుగా మారాయన్నారు. ఈ సరస్సులను పునరుద్ధరించ డానికి, మురుగునీటిని మళ్లించడానికి, ప్రత్యామ్నాయ మురుగునీటి శుద్ధి మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శుద్ధి చేసిన నీరు మాత్రమే సరస్సులలోకి వచ్చేలా మురుగునీటి శుద్ధి కర్మాగారాలను బలోపేతం చేయడం కోసం కృషి చేయాలన్నారు. హైదరాబాద్‌లోని మూసీ నది తీవ్రమైన కాలుష్యంతో ఉందన్నారు.

# ముస్లింల మధ్య విభేదాలు సృష్టిస్తున్న బీఆర్ఎస్




**సిద్ధిపేట, తెలంగాణ ముచ్చట్లు :**

ఎన్జీవో సంఘాలు ఇచ్చిన నిత్యవసర సరుకులు ఉన్న రంజాన్ తోఫాలను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్లుగా ఎన్ని కుట్రలు పన్నినా చివరికి ఆ ధర్మంపై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోఆయన మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన తన్జీమ్ బిఆర్ఎస్ నాయకుల కాళ్లు అడుగులు వత్తేలా వ్యవహరించడం మానుకోవాలని అన్నారు. ఇకనైనా తంజీమ్ కమిటీలో మార్పు రావాలని లేదంటే ముస్లిం ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదు అన్నారు. రంజాన్ నెలలో నిరుపేద ముస్లింలకు సేవ సంస్థలు అందిస్తున్న రంజాన్ తోఫాల విషయంలో బిఆర్ఎస్ నాయకులు విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా నిరుపేద ముస్లింలకు రంజాన్ గిఫ్టులు అందిస్తే స్వాగతిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతోంది అని అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే సేవా సంస్థలు ముందుకు రావాలి అని అన్నారు. సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కొండం సంపత్ రెడ్డి మచ్చ వేణుగోపాల్ రెడ్డి లాంటి నాయకులు సిద్ధిపేట లో భూములను కబ్జాలు చేశారని అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని 1340 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూములను కబ్జా చేయలేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వహాబ్ యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ఎస్‌యుఐ డిస్టిక్ ప్రెసిడెంట్ అజ్మత్ ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషాద్. మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం. అజ్మత్ అలీ జునేద్ పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంఘం డైరీ ఆవిష్కరణ



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

మత్స్య సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీ సర్ సాల్మాన్, ఫీల్డ్ ఆఫీసర్ శివరాజ్‌లు తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సాల్మాన్ మాట్లాడుతూ.. మత్స్య కారులు అనేక కష్టాలకు ఓర్చి సమాజానికి మంచి పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. మత్స్య కారుల సంక్షేమం కోసం వారికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలాంటి తావులేకుండా అందిస్తామని తెలిపారు. దేశంలో మత్స్య సంపదను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలలో తెలంగాణ ప్రముఖంగా ఉదన్నారు. రాష్ట్రంలో మత్స్య వృత్తిని, మత్స్య సంపదను పెంచేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌడుగు వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల రవి, మాటూరి సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నీలం భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డకు రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :**

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పోతారాజు పవన్ అనే యూవకుడు ఇటీవల రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్ష రాయగా గ్రామ పంచాయితీ కార్యదర్శిగా ఎన్నిక య్యారు. శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వహించిన కొలువుల పండుగ కార్యక్ర మంలో మిషన్ భగీరథ ఏఈగా నియా మక పత్రం అందుకున్నారు. పవన్ కుమార్ మాట్లాడుతూ రైతు బిడ్డగా ప్రభు త్వ ఉద్యోగాలకు ఎంపిక అయినందుకు చాలా గర్వాంగా ఉందని అన్నారు. తల్లి తండ్రుల ప్రోత్సహంతోనే ప్రభుత్వ ఉద్యో గాలకు దరఖాస్తులు చేసి తండ్రి ఈశ్వరయ్య తో కలిసి వ్యవసాయ పనులు చూసుకుంటూ చదివానని తన తండ్రి స్ఫూర్తితోనే ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అయ్యానని తెలిపారు. ప్రస్తుతం విద్యాశాఖలో పనిచేస్తునట్టు పవన్ కుమార్ తెలిపారు.

# ఇసుకపై ఆధారపడే కుటుంబాలను ఆదుకోవాలి

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు :** ఆకేరు వాగును నమ్ముకొని జీవనం సాగించే పేద కుటుంబాలను ఆదుకోవాలని టీజెఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎలిశాల రాజేష్ కోరారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో రాజేష్ మాట్లాడుతూ ఫైనాన్స్‌లు, అప్పులు, గిరిగిరి చిట్టీలు కట్టలేక బతుకు జీవుడా అంటూ జీవిస్తున్న కుటుంబాలకు ఆదెరువు లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని తీసుకురావడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇసుక మీద ఆధారపడే కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఎక్కువ ఉన్నదని, ఇంతకుముందు ఇదే ఆకేరు వాగు నుండి ట్రక్ షీట్ తీయడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా చేకూరిందని, ట్రక్ షీట్ తీస్తూ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in